ఓటు అనే ఆయుధంతో.. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

అత్యధిక జనాభా కలిగిన బీసీలకు కాంగ్రెస్, బీజేపీలు ప్రాధాన్యత ఇవ్వడంలేదు

బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలి

బీసీ బిడ్డ 'కాసాని' గెలుపుతోనే అది సాధ్యమంటున్న బీసీ సంఘాలు



బీసీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. బీసీల్లో విభేదాలు సృష్టించేందుకు కొందరు కుయుక్తులు పన్నుతున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలకు బీఆర్ఎస్ పార్టీ తప్ప ఇతర పార్టీలేవీ ప్రాధాన్యత ఇవ్వడం లేదని బీసీ నేతలు వాపోతున్నారు. స్వలాభాపేక్ష కోసమే తప్ప బీసీ కులాల సమస్యల పరిష్కారానికి ఏ రాజకీయ నేత కూడా చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభలో బీసీలకు బీఆర్ఎస్ పార్టీ మంచి అవకాశం కల్పించిందని చెబుతున్నారు. బీసీల సమస్యలపై మాట్లాడే గళం పార్లమెంటులో ఉండాలని, బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే అది సాధ్యమని వారు స్పష్టం చేస్తున్నారు. మన ఓట్లను మనమే వేసుకుందామన్న నినాదాన్ని బలంగా తీసుకెళ్లాలని, సభలు, సమావేశాలతో బీసీలను చైతన్యవంతులను చేద్దామని నేతలు పిలుపునిస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ)

బీసీల సత్తా చాటుదాం

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి బీసీల సత్తా చాటుదాం. అన్ని రాజకీయ పార్టీల నేతలు బీసీ సామాజిక వర్గానికి చెందిన మంచి వ్యక్తిని గెలిపించుకునేందుకు రాజకీయాలు పక్కన పెట్టాలి. మన ఓట్లు మనమే వేసుకుందాం. **- రమేశ్, తాండూరు**

బీసీ ముద్దు బిడ్డ జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజ్యాధికారం సాధ్యమవుతుంది. పార్టీలకు అతీతంగా బీసీలమంతా ఒక్కటైతే బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌ను బీసీలంతా ఆశీర్వదించాలి. బీసీలు సంపూర్ణ మద్దతు ఇస్తే పార్లమెంట్‌లో విజయం ఖాయం.

- ఎర్రం వసంత, మున్సిపల్ కౌన్సిలర్, తాండూరు

ఓటు బ్యాంకుగా చూసే నాయకులకు బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి కాసానిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో బీసీల ప్రాధాన్యత రాజకీయాల్లో మరింత పెరుగుతుంది. అన్ని పార్టీలు బీసీలకు సీట్లు ఇచ్చేందుకు ముందుకొస్తాయి. కాసాని గెలుపుతో బీసీల్లో చైతన్యం వస్తుంది.

- మల్లేశం, రామయ్యగూడ, వికారాబాద్

బీసీలు రాణించేందుకు ఇది మంచి అవకాశం

ఓటు మన చేతిలో ఉన్నది. ఇంతకన్నా ఏం కావాలి. కాంగ్రెస్ నాయకుల మాటలు బీసీలను అవమానపరుస్తూ.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. వెనుకబడిన బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు ఇది మంచి అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన నాయకున్ని పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- లక్ష్మయ్య, మాజీ సర్పంచ్, గుడుపల్లి, వికారాబాద్

కలిసికట్టుగా గెలిపించుకుందాం

బీసీ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ ఇచ్చి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారు. అనుభవం కలిగిన నేత కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది. అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా బీసీ నాయకుడిని చేవెళ్ల గడ్డ నుంచి ఎంపీగా గెలిపించుకోవాలి. ప్రత్యేకంగా బీసీ నేతలు ఐక్యతను చాటి విమర్శలకు బుద్ధి చెప్పాలి.

- సాయినాథ్ కుమార్, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, చేవెళ్ల

రంజిత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీ కులాలను ఏకం చేసేందుకు ఎన్నో పోరాటాలు చేసిన నాయకుడు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా అనుభవం గలిగిన కాసాని జ్ఞానేశ్వర్ 100కు 100 శాతం గెలుపొందడం ఖాయం. రూ.500 కోట్లకు చేవెళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా రంజిత్‌రెడ్డి టికెట్ కొనుగోలు చేసినా ఓడిపోవడం ఖాయం.

- తోట చంద్రశేఖర్, చేవెళ్ల మండల యువజన సంఘం అధ్యక్షుడు, చేవెళ్ల

బీసీ ఉద్యమ నేతను గెలిపించుకుందాం

ఎలాంటి స్వార్థం లేకుండా సంవత్సరాల తరబడి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ వస్తున్నారు. బీసీలు రాజ్యాధికారం వైపు రావాలని ఎన్నో ఉద్యమాలు చేశారు. ప్రతి ఒక్కరికి చేదోడువాదోడుగా ఉన్నారు. 93 బీసీల కులాలను ఏకం చేసిన బీసీ ఉద్యమనేత కాసాని. అలాంటి మంచి వ్యక్తిని పార్లమెంటుకు పంపిద్దాం.

- అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు

కాసాని గెలుపునకు కృషి చేద్దాం

చేవెళ్ల పార్లమెంటు నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం కృషి చేద్దాం. ప్రతి బీసీ ఓటర్‌ను తట్టి లేపుదాం. ఎంపీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు. బీసీలను గుర్తించి అన్ని రంగాల్లో బీసీలకు తగిన గుర్తింపు ఇచ్చింది కేసీఆర్. కుల వృత్తులకు జీవం పోశారు.

- పవన్ యాదవ్, యాదవ సంఘం నాయకుడు

బీసీ నాయకుడు గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలపై అనుచిత వాఖ్యలు చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ప్రతి బీసీ ఓటర్‌పై ఉన్నది. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి కేసీఆర్ బీసీలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నారు. అభ్యర్థి కాసానికి రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్నది.

- ప్రవీణ్‌గౌడ్, కిస్మత్‌పూర్

సమయం ఆసన్నమైంది

బీసీలందరూ ఏకమై ఈ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి. చేవెళ్ల నుంచి మొదటిసారిగా బీసీకి టికెట్ దక్కడం అభినందనీయం. వివిధ పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించుకుందాం. అన్ని కులాల వారు కలిసి కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తాం. రాష్ట్రంలో 70 శాతం ఉన్న బీసీలు సత్తా చాటాల్సిన సమయం వచ్చింది.

- గణేశ్‌యాదవ్, బండ్లగూడ

బీసీల కోసం పోరాడుతున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి

చేవెళ్ల నుంచి పోటీ చేస్తున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించి మన బీసీల సత్తా ఏంటో చూపాలి. కొన్నేండ్ల తరబడి బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాసానిని గెలిపించాలి. మన జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ నాయకులు మనకు అవకాశాలు తక్కువగానే ఇస్తున్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం.

- వెంకటయ్య, బీసీ రైతు, అయినాపూర్, దోమ మండలం

గౌరవం నిలువాలంటే గెలిపించి తీరాలి

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం బీసీలంతా ఐక్యంగా నిలువాలి. బీసీల ఐక్యతను చాటి మన గౌరవం నిలువాలంటే తప్పకుండా కాసానిని గెలిపించి తీరాలి. అగ్రకులాల నాయకులు మన బీసీలను హేళన చేసి మాట్లాడుతున్న ఈ తరుణంలో వారికి మన ఓటుతోనే సరైన బుద్ధి చెప్పాలి.

- నర్సింహులు, బీసీ సెల్ దోమ మండల అధ్యక్షుడు, రాకొండ

బీసీల గళం వినిపించాలంటే బీఆర్ఎస్ రావాలి

పార్లమెంట్‌లో బీసీల గళం వినిపించాలంటే అది కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యం. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలి. పదవులు, వ్యాపారాల కోసం పార్టీలు మారే మోసగాళ్లకు తగిన గుణపాఠం చెబుదాం. జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపి, బీసీల గళం వినిపిద్దాం.

- మహేందర్ ముదిరాజ్, మియాపూర్

చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

బడుగు, బలహీన వర్గాల పక్షాన నిరంతరాయంగా కొట్లాడుతున్న బీసీ నేత, బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి, గులాబీ జెండాను ఎగరేద్దాం. బీఆర్ఎస్ అడ్డాగా ఉన్న చేవెళ్లలో ముచ్చటగా మూడోసారి గెలిపించి, అధినేత కేసీఆర్‌కు కానుకగా అందిద్దాం. అమలుకు సాధ్యంకాని హామీలను నమ్మి మరోసారి మోసపోయేందుకు బీసీ, మైనార్టీలు సిద్ధంగా లేరని చాటిచెబుదాం.

- మహమ్మద్ ఖానీం, కొండాపూర్

బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్ విజయం

శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ప్రచారంలో భాగంగా బజ్జీలు వేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, చిత్రంలో తదితరులు

మియాపూర్, ఏప్రిల్ 28: చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ స్థానం ముమ్మాటికీ బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రెండుసార్లు కైవసం చేసుకున్న ఈ సీటులో హ్యాట్రిక్ విజయం గులాబీదేనన్నారు. చేవెళ్ల అభ్యర్థి కాసాని గెలుపుకోసం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని పలు కాలనీలలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బీజేపీల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చిన బీఆర్ఎస్ వెంటే ఉంటారన్నారు. చేవెళ్లను అన్ని రంగాలలో విశేష ప్రగతి వైపు నడిపించిన ఘనత రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌దేనన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలను అమలు చేసి వారికి అందించిన సమర్థుడు కేసీఆర్ అని, ప్రజలంతా ఈ ఎన్నికలలో గులాబీకే జై కొడతారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పనితీరు, కాంగ్రెస్ బీజేపీల ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లి మరింత మద్దతును కూడగట్టాలని, కాసానిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ శ్రేణులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

కాసానికి మద్దతుగా..

కాసానికి మద్దతుగా హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, మియాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్, వివేకానందనగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ రంగారావుల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసానిని గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నేతలు, పార్టీ శ్రేణులు, స్థానిక నేతలు, బీఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనాభివృద్ధిని చూసి రాగిడిని ఆశీర్వదించండి

కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



కేపీహెచ్‌బీలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాసరావు, పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి, పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని 4,7వ ఫేజ్‌లలో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషితో కేపీహెచ్‌బీ కాలనీలో కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పేదలందరి సంక్షేమం కోసం పని చేసిన బీఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనగాం సురేశ్ రెడ్డి, సాయిబాబా చౌదరి, సాయిశ్రీనివాస్, రాజేశ్‌రాయ్, కట్టా నరసింగరావు, వెంకట్ రెడ్డి, కొదండ రామయ్య, చిక్కం వంశీ, ప్రతాప్, హరిబాబు, గిరియాదవ్,త్రినాథ్, భారతి, భవాని, రమాదేవి, కన్నాలత, హేమ, పద్మారెడ్డిలు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం: కార్పొరేటర్ శిరీషా

మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని శిరీషా బాబూరావు అన్నారు. డివిజన్ పరిధిలోని అంజనేయనగర్, హాబిబ్‌నగర్ కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ల నాయకత్వంలో నగరం అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిందన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి.. ఎంపీ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, ప్రభాకర్ గౌడ్, అనితా శ్రీపాల్, అరుణాశెట్టి, హరినాథ్, ఖదీర్, యాదుల్, రషీద్, అహ్మద్ ఉన్నారు.

లక్ష్మారెడ్డిని గెలిపిద్దాం: కార్పొరేటర్ సత్య

అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, కూకట్‌పల్లి అభివృద్ధి కోసం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కూకట్‌పల్లి డివిజన్‌లోని మైత్రినగర్, విజ్ఞాన్‌పురి కాలనీ, బలరామ్‌నగర్ కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలందరూ ఇబ్బందులు పడ్డారని, బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి శరవేగంగా సాగిందన్నారు. చేసిన పనులను చూసి కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బొట్టు విష్ణు, కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, స్థానిక నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు ఉన్నారు.

రాగిడి గెలుపునకు కార్పొరేటర్ల విస్తృత ప్రచారం

ఓల్డ్ బోయిన్‌పల్లిలో కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు అభివాదం చేస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

బాలానగర్, ఏప్రిల్ 28: మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం కోసం కార్పొరేటర్లు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ డివిజన్ పరిధిలోని భవానీనగర్, ఎల్బీనగర్, ఆర్ఆర్‌నగర్, హెచ్ఏఎల్ పార్క్, లక్ష్మీనర్సింహ కాలనీ, స్వర్ణధామనగర్‌లలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ ఓటర్లను కలిసి కరపత్రాలు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇర్ఫాన్, హరినాథ్, లలిత, బుర్రి యాదగిరి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్‌తో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. మాధవినగర్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యాక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బాలానగర్‌లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి రాజుకాలనీ, చెరబండరాజు నగర్, కళ్యాణ్‌నగర్, సాయినగర్‌లలో ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ సబిహగౌసుద్దీన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి



ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, బీఆర్ఎస్ శ్రేణులు

మూసాపేట, ఏప్రిల్28: మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్, బాబు జగ్జీవన్‌రామ్ నగర్‌లలో శ్రావణ్ కుమార్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. సీనియర్ నాయకులు సప్పిడి శ్రీనివాసరావు, తుకారాం, సత్యనారాయణ, విష్ణు, రాజ్, రవిసింగ్, ఈశ్వర్, అరుణ్, వెంకటస్వామి, వీరాచారి, కోటి రమేష్, శ్యామల, హరిత, శాంత, రమాదేవి, పద్మ, శోభ, లావణ్య, ఉమ, లత కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ ఆదర్శ్ కాలనీలో కార్పొరేటర్ వెంకటేశ్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్‌కు విన్నవించారు. అనంతరం, వెంకటేశ్ మాట్లాడుతూ, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, తాగునీటి వసతి విస్తరణతో పాటు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామకృష్ణ, అనిల్, భాస్కర్, యాదగిరి, మోజెస్, శ్రీను, సుందర్, ఉప్పలయ్య, బసప్ప, కాలనీ వాసులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ కాలనీ వాసులను కోరారు.

- మియాపూర్ , ఏప్రిల్ 28;

బీసీల అభ్యున్నతికి బీఆర్ఎస్ పెద్ద పీట

మాజీ కార్పొరేటర్ సాయిబాబా



కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28: కేసీఆర్ నాయకత్వంలో బీసీ వర్గాల అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ పెద్ద పీట వేస్తున్నదని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లో రెండోరోజు ఆయన ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ గులాబీ శ్రేణులతో ఆదివారం కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చెవెళ్ల నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీసీల ఐక్యతను చాటిచెబుతూ బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలియజేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే తెలంగాణ అభివృద్ధి

కుత్బుల్లాపూర్‌లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు విస్తృత ప్రచారం



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

దుండిగల్/కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే తెలంగాణకు రావాల్సిన అభివృద్ధి వాటా దక్కుతుందని, కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే అప్పుల తెలంగాణగా మార్చడం ఖాయమని కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరే.షన్ పరిధిలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ చేద్దాం

నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం విజయోత్సవ సభ ఆదివారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా రంగాల ప్రముఖులు సుబ్బరాయ శర్మ, చక్రవర్తి, వంశీకృష్ణ, సుబ్రమణ్య కుమార్, గండూరి అరవింద్, జీఆర్‌కే మూర్తి, ఘంటసాల వెంకటేశ్వర్ రావు, డాక్టర్ పూడూరి శ్రీనివాస్, నర్సింహారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రామవరపు సుధాకర్, ఎస్.శంకర్, నర్సింహారావు, రామారావు, మహిళా విభాగం ప్రతినిధులు భువనేశ్వరి, కల్యాణి, రమణి, జయశ్రీ, అనిత, రమాదేవి, గాయత్రి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పీఆర్‌కే మూర్తి, సోమయాజులు, రాంబాబు పాల్గొన్నారు.

- మియాపూర్ , ఏప్రిల్ 28;.

పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 28: కాంగ్రెస్ పాలనలో పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. కూకట్‌పల్లిలో ఆదివారం ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందన్నారు. ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. కూకట్‌పల్లి, బాలాజీనగర్‌లలో పార్టీ కార్యాలయాల్ని ప్రారంభించారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

బాలానగర్ , ఏప్రిల్ 28: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నవీన్ కుమార్ తెలిపిన ప్రకారం, కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి గిరినగర్‌లో శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల సమీపాన నిర్జన ప్రదేశంలో ఓ వ్యక్తి(40) మృత దేహం పడి ఉంది. చేతికి స్టీల్ కడియం ఎర్రని తాడు ధరించి ఉన్నాడు. ఎత్తు 5.6 అడుగులు ఉంటాడు. ఇతడి ఆచూక